# నమస్కారము

**మూలవాక్యము:-**

**మీకా 6:6** ఏమి తీసికొని వచ్చి నేను యెహోవాను దర్శింతును? ఏమి తీసికొని వచ్చి మహోన్నతుడైన దేవుని సన్నిధిని నమస్కారము చేతును. దహన బలులను ఏడాది దూడలను అర్పించి దర్శింతునా?

**ప్రక:- 14:7** అతడు మీరు దేవునికి భయపడి ఆయనను మహిమపరచుడి; ఆయన తీర్పు తీర్చు గడియ వచ్చెను. గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయుడి అని గొప్ప స్వరముతో చెప్పెను.

ఎదుటి వారి పట్ల మనకున్న గౌరవమును మర్యాదను వ్యక్తపరుచుటకు నమస్కారము చేయటం మనము సమాజ ములో చూడవచ్చు. మనము ఎవరికి నమస్కారము చేయాలి. నమస్కారము చేయు పద్ధతులు ఈ అంశంలో ధ్యానం చేద్దాం. ప్రాముఖ్యముగా అంత్య దినాలలో సృష్టికర్తయైన దేవునికి నమస్కారము చేయమని దూత చెప్పుచున్నాడు. గనుక మనము దేవునికి నమస్కారము చేయాలి.

**ఎవరెవరు దేవునికి నమస్కారము చేయుచున్నారు:-**

1. **దేవుని దూతలందరు:- హెబ్రీ 1:6** మరియు ఆయన భూలోకమునకు ఆది సంభూతుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు.
2. **ఇరువది నలుగురు పెద్దలు:-ప్రక 4:10** ఆ యిరువది నలుగురు పెద్దలు సింహాసనము నందు ఆసీనుడైయుండు వాని యెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్న వానికి నమస్కారము చేయుచు
3. **ఆకాశసైన్యమంతయు:- నెహె 9:6** నీవే, అద్వితీయుడవైన యెహోవా, నీవే ఆకాశమును మహాకాశములను వాటి సైన్యమును, భూమిని దానిలో ఉండునదిఅంతటిని, సముద్రములను వాటిలో ఉండునది అంతటిని సృజించి వాటినన్నిటిని కాపాడువాడవు. ఆకాశ సైన్యమంతయు నీకే నమస్కారము చేయుచున్నది.
4. **రాజు:- 2దిన 20:18** అప్పుడు యెహోషాపాతు సాష్టాంగ నమస్కారము చేసెను; యూదా వారును యెరూషలేము కాపురస్థులును యెహోవా సన్నిధిని సాగిలపడి నమస్కరించిరి.
5. **అన్యజనుల వంశస్థులు:- కీర్త 22:27** భూదిగంతముల నివాసులందరు జ్ఞాపకము చేసికొని యెహోవా తట్టు తిరిగెదరు. అన్యజనుల వంశస్థులందరు నీ సన్నిధిని నమస్కారము చేసెదరు.
   **కీర్త 86:10** నీవు సృజించిన అన్యజనులందరును వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు. నీ నామమును ఘనపరచుదురు.
6. **భూమి మీద వర్ధిల్లుచున్న వారు:- కీర్త 22:29** భూమి మీద వర్ధిల్లుచున్న వారందరు అన్నపానములు పుచ్చుకొనుచు నమస్కారము చేసెదరు. తమ ప్రాణము కాపాడుకొనలేక మంటిపాలగు వారందరు ఆయన సన్నిధిని మోకరించెదరు.
7. **నశింప సిద్ధమైన వారు - వెలివేయబడిన వారు :- యెష 27:13** ఆ దినమున పెద్ద బూర ఊదబడును అష్షూరు దేశములో నశింప సిద్ధమైన వారును ఐగుప్తు దేశములో వెలివేయబడిన వారును వచ్చెదరు, యెరూషలేములోనున్న పరిశుద్ధ పర్వతమున యెహోవాకు నమస్కారము చేయుదురు.

8. **సకల దేవతలు:- కీర్త 97:7** వ్యర్థ విగ్రహములను బట్టి అతిశయపడుచు చెక్కిన ప్రతిమలను పూజించు వారందరు సిగ్గుపడుదురు. సకల దేవతలు ఆయనకు నమస్కారము చేయును.
9. **ద్వీపములలో నివసించువారు:- జెఫ 2:11** జనముల ద్వీపములలో నివసించు వారందరును తమ తమ స్థానముల నుండి నమస్కారము చేయునట్లు భూమిలోనున్న దేవతలను ఆయన నిర్మూలము చేయును. యెహోవా వారికి భయంకరుడుగా ఉండును.

**నమస్కారము చేయు విధానములు:-**

1. **సాష్టాంగ నమస్కారము:- ఆది 24:52** అబ్రాహాము సేవకుడు వారి మాటలు విని యెహోవాకు సాష్టాంగ నమస్కారము చేసెను.
2. **తలవంచుకొని నమస్కారము:- నిర్గ 4:31** మరియు యెహోవా ఇశ్రాయేలీయులను చూడ వచ్చి తమ బాధను కనిపెట్టెనను మాట జనులు విని తలవంచుకొని నమస్కారము చేసిరి.
3. **తలవంచి సాష్టాంగ నమస్కారము:- సంఖ్యా 22:31** అంతలో యెహోవా బిలాము కన్నులు తెరచెను గనుక, దూసిన ఖడ్గము చేత పట్టుకొని త్రోవలో నిలిచియున్న యెహోవా దూతను అతడు చూచి తలవంచి సాష్టాంగ నమస్కారము చేయగా
4. **లేచి నమస్కారము చేయుట:- నిర్గ 33:10** ప్రజలందరు ఆ మేఘ స్తంభము ఆ గుడారపు ద్వారమున నిలుచుట చూచి, లేచి ప్రతివాడును తన తన గుడారపు ద్వారమందు నమస్కారము చేయుచుండిరి.
5. **తల నేలమట్టుకు వంచి:- 1దిన 21:21** దావీదు ఒర్నాను నొద్దకు వచ్చినప్పుడు ఒర్నాను దావీదును చూచి, కళ్లములో నుండి వెలుపలికి వచ్చి, తల నేల మట్టుకువంచి దావీదునకు నమస్కారము చేసెను.

**దేవునికి ఎలా నమస్కారము చేయాలి:-**

- **పాపములు ఒప్పుకొనుచు:- నెహె 9:3** మరియు వారు ఒక జాము సేపు తామున్న చోటనే నిలువబడి, తమ దేవుడైన యెహోవా ధర్మ శాస్త్ర గ్రంథమును చదువుచు వచ్చిరి, ఒక జాము సేపు తమ పాపములను ఒప్పుకొనుచు దేవుడైన యెహోవాకు నమస్కారము చేయుచు వచ్చిరి.
- **పరిశుద్ధ అలంకారములు ధరించుకొని:- కీర్త 96:9** పరిశుద్ధాలంకారము ధరించుకొని యెహోవాకు నమస్కారము చేయుడి. సర్వజనులారా ఆయన సన్నిధిని వణకుడి.

**ఎవరెవరికి నమస్కారము చేయాలి:-**

- **దేవునికి :- న్యాయ 7:15** గిద్యోను ఆ కల వివరమును దాని తాత్పర్యమును వినినప్పుడు అతడు యెహోవాకు నమస్కారము చేసి ఇశ్రాయేలీయులదండులోనికి తిరిగి వెళ్లి లెండి, యెహోవా మిద్యానీయుల దండును మీ చేతికి అప్పగించుచున్నాడని చెప్పి
- **ప్రవక్తకు:- 2రాజుకు 2:15** యెరికో దగ్గర నుండి కనిపెట్టుచుండిన ప్రవక్తల శిష్యులు అతని చూచి ఏలీయా ఆత్మ ఎలీషా మీద నిలిచియున్నదని చెప్పుకొని, అతనిని ఎదుర్కొనబోయి అతనికి సాష్టాంగ నమస్కారము చేసి
**1రాజు:- 18:7** ఓబద్యా మార్గమున పోవుచుండగా ఏలీయా అతనిని ఎదుర్కొనెను. ఓబద్యా యితని నెరిగి నమస్కారముచేసి - నా యేలినవాడవైన ఏలీయావు నీవే గదా యని అడుగగా

❖ **రాజుకు:- 1రాజు:- 1:16** బతెబ్శ వచ్చి రాజు ఎదుట సాగిలపడి నమస్కారము చేయగా రాజు నీ కోరిక ఏమని అడిగినందుకు ఆమె యీలాగు మనవి చేసెను.

**1రాజు:- 1:23** అతడు రాజు సన్నిధికి వచ్చి నమస్కారము చేసి సాష్టాంగపడి

**1రాజు:- 1:31** బతెబ్శ సాగిలపడి రాజునకు నమస్కారము చేసి -నా యేలినవాడైన రాజగు దావీదు సదాకాలము బ్రదుకును గాక అనెను

❖ **సైన్యాధిపతికి (పై అధికారులకు):- 2సమూ 18:21** తరువాత కూషీని పిలిచి - నీవు పోయి చూచిన దానిని రాజునకు తెలియజేయుమనగా కూషీ యోవాబునకు నమస్కారము చేసి పరుగెత్తుకొని పోయెను.

❖ **తల్లికి:- 1రాజు 2:19** బత్షెబ రాజైన సొలొమోను నొద్దకు అదోనీయా పక్షమున చెప్పుటకు వచ్చినప్పుడు, రాజు లేచి ఆమెకు ఎదురుగా వచ్చి ఆమెకు నమస్కారము చేసి సింహాసనము మీద ఆసీనుడై తన తల్లి కొరకు ఆసనము ఒకటి వేయింపగా, ఆమె అతని కుడిపార్శ్వమున కూర్చుండెను.

**హెచ్చరిక:-**

**వేరొక దేవునికి నమస్కారము చేయకూడదు:- నిర్గ 34:14** ఏలయనగా వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు, ఆయన నామము రోషము గల యెహోవా; ఆయన రోషము గలదేవుడు.

**ఈ లెంటు దినములలో వాక్య క్రమము ప్రకారము ఎవరిని గౌరవించి నమస్కరింపవలెనో నేర్చుకున్న మనము మన పాపములు ఒప్పుకొనుచు పరిశుద్ధాలంకారములు ధరించుకొని మనల్ని మనము నేల మట్టుకు తగ్గించుకొని మన జీవితకాలమంతా ఈ క్రమాన్ని పాటించి దేవుని దీవెనలు పొందుకుందాం.**

**ఇలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకు దయ చేయును గాక.**